జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 1 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 4



# కోడ్ కూసింది.. ముసుగు మొదలైంది..

- స్థానిక' సమరానికి నగారా మోగింది.



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవడంతో కోడ్ అమల్లోకి వచ్చింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలను తొలగించారు. పాపటపల్లి గ్రామంలో పలువురు దివంగత నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారు. పార్టీ జెండా దిమ్మెల చుట్టూ పట్టలు కట్టారు. పల్లెల్లో ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు కోడ్ను అనుసరించి వ్యవహరించాలని అధికారులు సూచించారు.




# పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశమైన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో స్థానిక సంస్థ ఎన్నికలను పారదర్శకంగా,ఎన్నికల నియమావళి ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామ పంచాయతీలు, 5214 వార్డులు, 99 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 461 నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు ఉన్నాయనీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5214 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 737 కేంద్రాల్లో ఏర్పాటు చేశామని, మండల గుర్తింపు ప్రకారం 20 జెడ్పీటీసీలు, 283 ఎంపీటీసీలు, 1580 ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్లు, 593 ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 40 జోనల్ అధికారులు, 20 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, 16 ఎస్.ఎస్.టి.టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జులై 10 నాటికి ఉన్న ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 3,88,243, మహిళలు 4,14,425,ఇతరులు 22 మంది కలిపి మొత్తం 8,02,690 మందికి ఓటు వేయడానికి అవకాశం ఉందని తెలిపారు.జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియ రెండు విడతల్లో, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మూడు విడతల్లో నిర్వహించనున్నామని, ప్రతి విడతలో ఎంపీటీసీ,జెడ్ పీటీసీ,గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నుండి వెంటనే అమలులోకి వచ్చిందని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో అందించిన సేవలకు ధన్యవాదాలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం సిబ్బంది

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఎన్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది జిల్లాలో అందించిన సేవలకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ధన్యవాదాలు తెలిపారు.ఎన్.డి.ఆర్.ఎఫ్.బృందం జిల్లాలో 3 నెలలుగా

మిగతా 2 లో...



# టేబుల్ టెన్నిస్ ఇండోర్ స్టేడియం ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు

- పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్







**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ ఇండోర్ స్టేడియం ను వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# వీధి దీపాలు వెలిగేది ఎప్పుడు..?

- ఏళ్లు గడుస్తున్న పట్టించుకోని అధికారులు..?
- వీధి దీపాలు వెలగక ప్రజలు ఇక్కట్లు.. అధికారులు స్పందించాలి..



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం నికి కూత వేటు దూరంలో ఉన్న అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందనే చెప్పాలి. ఖమ్మం రూరల్ మండలంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో వెంకటగిరి ఎస్సీ బీసీ కాలనీలో వీధి దీపాలు వెలగక ఏళ్లు గడుస్తున్న, అధికారులకు పలుమార్లు చెప్పిన పట్టించుకోకపోవడంతో,ప్రజలు చీకట్లో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో వీధి దీపాల స్తంభాలు అలంకరణ ప్రాయంగా ఉన్నాయని స్థానిక ప్రజలు ఈ సందర్భంగా వాపోతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు

మిగతా 2 లో...

## జిల్లాలో అందించిన సేవలకు ధన్యవాదాలు

(మొదటి పేజీ తరువాయి...)

సేవలు అందించి తిరిగి హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలిసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్.డి. ఆర్. ఎఫ్. సిబ్బంది జిల్లాలో మూడు నెలల పాటు అందించిన సేవలకు ధన్యవాదాలు తెలిపారు. మూడు నెలల పాటు జిల్లాలో ఉండడంతో జిల్లా యంత్రాంగం ధైర్యంగా ఉందని, భారీ వర్షాలు సందర్భంగా చింతకానిలో వరద సమయంలో నదిలో చిక్కుకున్న సంఘటన సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడడం జరిగిందని, అంతేకాకుండా ఎస్డిఆర్ఎఫ్ బృందం, ఆపద మిత్రులకు శిక్షణ అందించి ఆపద సమయంలో తీసుకోవాల్సిన మెళకువలు అందించి నిష్ణాతులు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఆర్. ఎఫ్. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు వెలిగేది ఎప్పుడు..?

(మొదటి పేజీ తరువాయి...)

నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పర్యవేక్షించాల్సిన స్థానిక అధికారులు వీధి దీపాల వెలుగుల విషయంలో చూసి చూడనట్లు ఉండడం వలన ప్రజలకే చీకట్లో చుక్కలు కనబడుతున్నాయి. ప్రజలకు మౌలిక వసతులు సదుపాయం కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదనే చెప్పవచ్చు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంకటగిరి పంచాయతీలో గల ఎస్సీ బీసీ కాలనీలో వీధి దీపాలు వెలిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## లంకా రాజేష్,శ్వేత వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ దయానంద్



**సత్తుపల్లి సెప్టెంబర్30(ప్రజా జ్యోతి ):**పట్టణానికి చెందిన ఓ పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ లంకా డేవిడ్(లేటు ) లక్ష్మి ల కుమారుడు రాజేష్,శ్వేత నూతన వధూవరులు సోమవారం వివాహం జరగగా, మంగళవారం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రిసెప్షన్ వేడుక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆశీర్వదించిన వారిలో చల్లగుళ్ళ నరసింహారావు,గాదె చెన్నారావు, కమల్ పాషా, దూదిపాళ్ళ రాంబాబు, బండారు ఉమామహేశ్వరరావు,కిరణ్, మారోజు అశోక్ కుమార్, సన్నీ,వీధుల రమేష్,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## జాతర ప్రశాంతంగా నిర్వహించాలి

- ఏసిపి బి తిరుపతిరెడ్డి



**కారేపల్లి, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి:** కోట మైసమ్మ జాతర ప్రశాంతంగా నిర్వహించాలని ఖమ్మం రూరల్ ఏసిపి బి తిరుపతిరెడ్డి అన్నారు. సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోట మైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో దసరా పండగ పురస్కరించుకొని జరుగు తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ జాతర ప్రశాంతంగా నిర్వహించాలని ఏసీపి అన్నారు. మంగళవారం జాతర జరుగు పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కింగ్ స్థలము, వాహనాలు వచ్చి వెళ్లే మార్గాలను, భక్తులు దర్శనానికి వచ్చి వెళ్లే మార్గాలను, జాతర సందర్భంగా నిర్వహించు వివిధ సాపుల ను, వినోదపు పరిసరాలను పరిశీలించి స్థానిక సీఐ, బి. తిరుపతిరెడ్డి, ఎస్సై బి గోపి లకు, ఆలయ ఈవో కె వేణుగోపాల చార్యులు, ఆలయ సిబ్బంది పగిడాల మోహన్ కృష్ణ, సాయి లకు పలు సూచనలు సలహాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులు జరుగు జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా, అమ్మవారిని భక్తులు ప్రశాంతంగా దర్శించుకునే విధంగా చూడాలి. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, ట్రాఫిక్ నియమ నిబంధనలు అందరూ పాటించే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు.

## యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**బోనకల్, సెప్టెంబర్30,(ప్రజాజ్యోతి ):**అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాలో చేపట్టిన సమీకృత గురుకులాల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్, మంగళవారం బోనకల్ మండలం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణ పనులను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నిర్మాణ స్థలంలో జరుగుతున్న పనులను మ్యాప్ ప్రకారం పరిశీలించారు. అద్భుతమైన మేధస్సుతో కూడిన మానవ వనరులను అందించడమే యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యమని, ప్రపంచ స్థాయి విద్యా బోధన అందించడమే లక్ష్యంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాల మేరకు నిర్మాణ పనులు ఉండాలని అన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఈ స్కూల్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని ఏర్పాట్లు ఉండే విధంగా నిర్మిస్తున్నట్లు, విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సమీకృత గురుకులాలు డిజైన్ చేసినట్లు, ఈ గురుకులంలోనే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆకాడమిక్ బ్లాక్ మార్చి లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని బ్లాకులకు సంబంధించి డ్రాయింగ్ లు సమర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, బోనకల్ మండల తహసీల్దార్ రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువకుడు మృతి



**బోనకల్,సెప్టెంబర్ 30,(ప్రజాజ్యోతి ):**మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన దామాల సునీల్ కుమార్(30)గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు,సునీల్ స్థానిక జాకబ్ గాప్ స్కూల్లో ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు,సునీల్ ఆకస్మిక మృతితో వారి కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి,అందరితో కలివిడిగా ఉండే సునీల్ అకాల మరణం పట్ల గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు,సునీల్ కుమార్ కి భార్య,ఒక కుమారుడు ఉన్నారు.

## ఖమ్మం అడిషనల్ డీసీపీ రామానుజానికి కాంగ్రెస్ నాయకుల సన్మానం



**బోనకల్,సెప్టెంబర్30,(ప్రజాజ్యోతి ):**ఖమ్మం పోలీస్ కమిషనరేట్ అదనపు డీసీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బొజ్జా రామానుజాన్ని మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డీసీపీని కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువాతో సన్మానించి పూల బొకే అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ నగర పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతం కావాలని,ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించాలని కోరుతూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామానుజం ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవలందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో షేక్ ఇమామ్ భాయ్,ఒంటికొమ్ము శ్రీనివాస రెడ్డి,చల్లా రామకృష్ణ రెడ్డి,మొగిలిచర్ల సైదులు,వలీ తదితరులు పాల్గొన్నారు.

## కుల రహిత సమాజం కోసం పోరాడుదాం న్యూడెమోక్రసి

- మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆదర్శం
- వర్గ రహిత సమాజం కోసం పోరాడుదాం న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే సత్యశోధక సమాజ్ స్థాపించి 153 సంవత్సరాలైన సందర్భంగా న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బచ్చోడు గ్రామంలో కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 1873 సెప్టెంబర్ 24 న సత్యశోధకు సమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని దేశంలో కుల నిర్మూలన జరగాలని పూలే పోరాడాడు అని రాజేంద్రప్రసాద్ అన్నారు. వారు మాట్లాడుతూ మన దేశం ఎంతో అభివృద్ధి అయినది అని అనుకున్నా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయని కుల అణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించి అధికారాన్నికాపాడుకుంటున్నారని, నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేక పోతున్నారని విమర్శించారు. సావిత్రిబాయి పూలే, సమాజంలో మొదటి పంతులమ్మగా అక్షరాలు తీర్చిదిద్ది బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించడం కోసం చాలా కృషి చేశారని అన్నారు. న్యూడెమోక్రసి మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ మన భారత దేశంలో వర్ణవ్యవస్థలో కానీ, దాని వారసురాలుగా ఉన్న కుల వ్యవస్థలో కానీ, పాత వర్గ దోపిడి వ్యవస్థలు, కొత్త దోపిడీ వ్యవస్థలు ఏర్పడుతున్నప్పటికీ, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, అతిసూద్ర (దళిత) కులాలుగానే చూడబడుతున్నాయని ప్రపంచంలో మిగతా దేశాల్లో బానిస వ్యవస్థ ఏర్పడినప్పుడు బానిసలు ఎటువంటి పరిస్థితుల్లో కూడా స్వాతంత్రులుగా గాని, యజమానులుగా అవడానికి శాశ్వత నిషేధాలు లేవని. మనదేశంలో బానిస వ్యవస్థకు మారు రూపమే వర్ణవ్యవస్థ అని అన్నారు. కుల రాకాసిని నిర్మూలించగలిగినప్పుడే కుల వ్యవస్థ పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి వీరస్వామి, మాజీ లక్ష్మణ్, గ్రామ నాయకులు నందిపాటి రామకృష్ణ, ఉప్పయ్య, రాకేష్, వెంకన్న, వంగూరి రవి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ ఉద్యోగి కట్ట కృష్ణ కు ఘన సన్మానం

- ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్




**సత్తుపల్లి సెప్టెంబర్30(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసీ లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ మంగళవారం రోజున పదవి విరమణ చేయుచున్న కట్ట కృష్ణ (ఈ.పి.జీ.హెచ్ )ను ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్ట కృష్ణ బదిలీ కోల్ ఫిల్లర్ గా ఉద్యోగ ప్రస్థానం సింగరేణిలో సుమారు 34 సంవత్సరాలు రక్షణ, క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు.సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ, క్రమశిక్షణతో పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన కట్ట కృష్ణ అధికారుల,సూపర్వైజర్ల, తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు.వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్ ఓసి ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్,అసిస్టెంట్ ఫీట్ సెక్రెటరీలు కోటేశ్వరరావు, సురేష్,ఐ.వి రెడ్డి, నాయకులు మురళి, పొట్టి కిరణ్,కిషనరావు, కాటమనేని శ్రీధర్,రఫి , రాంచందర్,వెంకట స్వామి, రాము,రషీద్,మంగళ గిరి శ్రీను, రవి,రాజేందర్, చాంద్, శ్రీధర్, ఖాజా, లింగమూర్తి, షరీఫ్,గౌస్,సంతోష్, మాలోత్ అశోక్,పవన్ , బాలకృష్ణ , బాలు,సాధిక్, దాసరి శ్రీను,జనగాం శ్రీను ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకాదశ రుద్రాభిషేక పూజ



**కారేపల్లి, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయల పల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్వహించు శరన్నవరాత్ర మహోత్సవంలో భాగంగా మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారికి వివిధ రకాల పూజలు ఆలయ ఈవో కే వేణుగోపాల చార్యుల ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త పల్సా పట్టాభి రామారావు విజయలక్ష్మి దంపతులు ఆలయ ప్రాంగణంలో గల రామలింగేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు అనంతరం అమ్మవారికి సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ చుట్టుపక్కల గల వివిధ గ్రామాల నుండి వచ్చిన బతుకమ్మ ఊరేగింపు ఆటల పాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పగడాల మోహన్ కృష్ణ, పర్స సాయి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో శుభ్రత పనులు

- కాల్వలు మరియు రోడ్లను శుభ్రపరచడం
- రోడ్ల పక్కన పెరిగిన పొదలను తొలగించడం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జేసీబీల సహాయంతో కాల్వలు,రోడ్లలో పేరుకుపోయిన మట్టి చెత్తను తొలగించడం వర్షాల కారణంగా నిలిచిన నీటిని తొలగించేందుకు డీ–వాటరింగ్ కార్యక్రమాలు నిర్వహించడం గృహ గృహాల నుండి వేరు వేరు చెత్త సేకరణ చేపట్టడం రెండు జటాయు వాహనాల సహాయంతో ఎండిన చెత్తను శుభ్రపరచడం ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు, సానిటేషన్ సిబ్బంది,ఫీల్డ్ స్టాఫ్ చురుకుగా పాల్గొని,పౌరులకు శుభ్రమైన వాతావరణం అందించేందుకు కృషి చేశారు.మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛమైన,ఆరోగ్యకరమైన నగర నిర్మాణం కోసం ప్రతి ఒక్క పౌరుడు శుభ్రత పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, ఇంటి వద్దే చెత్త వేరు చేయడంలో సహకరించాలని కోరారు. అదే విధంగా, కాల్వల్లో చెత్త వేయకూడదని, నగర అభివృద్ధిలో పౌరుల భాగస్వామ్యం ఎంతో కీలకమని సూచించారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛత కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తూ, ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛమైన ఖమ్మం – ఆరోగ్యవంతమైన ఖమ్మం సాధనలో ముందుకు సాగుతుంది.

## నగర పాలకు సంస్థ పరిధిలోని పార్కులను పరిశీలించిన హార్టికల్చర్ ఆఫీసర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని పార్కులను మంగళవారం హార్టికల్చర్ ఆఫీసర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులు ఎల్లప్పుడూ పచ్చదనంగా, పరిశుభ్రంగా,ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.పార్కుల్లో ఎక్కడా చెత్త, అశుభ్రత ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.పార్కుల్లో నాటిన మొక్కలకు సమయానుకూలంగా నీరు పెట్టి, వాటిని పరిరక్షిస్తూ పర్యావరణ సౌందర్యాన్ని కాపాడాలని సూచించారు. అలాగే,పార్కుల్లో ఏర్పాటు చేసిన ఓపెన్ చెయిర్స్ మరియు ఫౌంటెన్లు ఎల్లప్పుడూ పనిచేసేలా, శుభ్రంగా ఉంచి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పార్కుల్లో పనిచేసే వర్కర్స్‌తో మాట్లాడుతూ, పార్కుల సంరక్షణలో తీసుకోవలసిన చర్యలపై సమగ్ర సూచనలు అందించారు.

## తెదేపా సీనియర్ నాయకుడిని పరామర్శించిన వాసిరెడ్డి రామనాథం



**బోనకల్, సెప్టెంబరు 30,(ప్రజాజ్యోతి):** తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పారా కోటయ్య ను మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వారి స్వగృహంలో పరామర్శించారు.యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో బోనకల్ మండల టీడీపీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, తెదేపా నాయకులు భాగం రమేష్,మైనేని రవికుమార్ మరీదు బరకయ్య,సాంబయ్య తదితరులు ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పోట్రు ప్రవీణ్

- ఘన స్వాగతం పలికిన చెన్నూరు బీసీ కాలనీ వాసులు

**కల్లూరు సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి:** కల్లూరు మండల పరిధి చెన్నూరు గ్రామం బీసీ కాలనీ లో దేవి శరన్న నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహం వద్ద సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు తెలంగాణ రాష్ట్ర బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్ సహాయ సహకారం తో సుమారుగా రెండు వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పోట్రు ప్రవీణ్ కు చెన్నూరు గ్రామ బీసీ కాలనీవాసులు డప్పులు వాయిద్యాలతో పూలమాలలతో జై ప్రవీణ్ అంటూ భారీ నినాదాలతో ఆయనకు మహిళలు బీసీ కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పోట్రు ప్రవీణ్ హాజరై ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పోట్రు ప్రవీణ్ మాట్లాడుతూ చెన్నూరు గ్రామ బీసీ కాలనీ వాసులు ఇంతటి ఘన స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు బీసీ కాలనీ వాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఏటా ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని వారికి ఆయన పిలుపు నిచ్చారు. బీసీ కాలనీ వాసులకే కాకుండా గ్రామ ప్రజలకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం ప్రవీణ్ కు కమిటీ సభ్యులు బీసీ కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రవీణ్ అభిమానులు,చెన్నూరు గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**తిరుమ లాయ పాలెం, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి :** తిరుమలాయ పాలెం మండల కేంద్రంలో మంగళవారం గణేష్ యూత్ బీసీ కాలని వారి ఆధ్వర్యంలో పలు రకాల పూలతో ఐదు అడుగుల బతుకమ్మను అందంగా తీర్చిదిద్ది భక్తి శ్రద్ధలతో, ఆట, పాటలతో సందడి చేస్తూ ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ప్రపంచంలో వివిధ రకాల పూలతో ప్రకృతిని పూజించే ఏకైక పండుగ మన బతుకమ్మ అని వారు వ్యాఖ్యానించారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. తెలంగాణ బిడ్డలందరీ జీవితాల్లో వెలుగు నింపేదని పేర్కొన్నారు. యావత్ ప్రపంచంలో వివిధ రకాల పూలతో ప్రకృతిని పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, అస్తిత్వానికి గొప్ప ఉదాహరణ. బతుకమ్మ అంటే 'తల్లీ.. బ్రతికిరా!' అని అర్థం. ఈ పండుగ మహిళా శక్తిని, ఐక్యతను చాటిచెబుతుంది అని తెలియజేశారు. అనంతరం బతకమ్మను భక్తిశ్రద్ధలతో చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బజారమ్మ, మాధవి, కవిత, లక్ష్మీదేవి, సరోజినీ, లక్కి, రేణుక, సురేష్ , కమలాకర్, నాగయ్య, వెంకటేష్, స్వాతిముత్యం, గణేష్ యూత్ బీసీ కాలనీ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ ఆర్చి నిర్మాణానికి రూ 1.60 లక్షల వితరణ



**కల్లూరు సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :** కల్లూరు పట్టణ పరిధిలోని పేరవంచ గ్రామంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయానికి ఎదురుగా ఆర్చి నిర్మాణానికి అంకిరెడ్డి సుధీర్ కుమార్ రెడ్డి జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు రూ 1.60 లక్షలతో ఆర్చి నిర్మాణం చేపట్టారు. తల్లిదండ్రులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి వరలక్ష్మి దంపతులు సోదరుడు నరేష్ రెడ్డి స్వచ్ఛ దంపతులు దేవాలయ కమిటీకి ఈ విరాళం అందజేశారు. దాతలను దేవాలయ చైర్మన్ వై రంగారెడ్డి వైస్ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి కమిటీ సభ్యులు కె సత్యనారాయణ రెడ్డి పనుకూరు ప్రభాకర్ రెడ్డి రవీందర్ రెడ్డిలు అభినందించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక సరస్వతి పూజలు



**సత్తుపల్లి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** వాసవి క్లబ్,ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో సామూహిక సరస్వతి పూజలు మంగళవారం శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు, అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు, బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూలా నక్షత్రం రోజున, సరస్వతి మాత సన్నిధిలో పిల్లలకు అక్షరాభ్యాసాలు, సరస్వతీ పూజ జరిపిస్తారు. అనంతరం ఆర్యవైశ్య వాసవి క్లబ్ బాధ్యులు మాట్లాడుతూ,ఈ రోజున అక్షరాభ్యాసాలు చేపిస్తే పిల్లలు విద్యలో ముందు ఉంటారని, అమ్మవారి కరుణ కటాక్షం ఎల్లప్పుడూ కాపాడుతూ, ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు,భక్తులు, చిన్నారులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మ్యాటర్ ఖమ్మంలో ఎక్స్‌పీరియన్స్ హబ్ ప్రారంభం






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక తెలంగాణ ఎలక్ట్రిక్ భవిష్యత్తుకు శక్తినిచ్చే అడుగు ఖమ్మం, 30 సెప్టెంబర్ 2025 భారతదేశ ప్రముఖ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఆవిష్కర్త మాటర్ ఖమ్మంలో తన కొత్త ఎక్స్‌పీరియన్స్ హబ్‌ను ప్రారంభించింది. ఇది మాటర్ వేగంగా విస్తరిస్తున్న రిటైల్ నెట్‌వర్క్‌లో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తోంది.ప్రారంభోత్సవానికి మాటర్ లీడర్‌షిప్ టీం, డీలర్ భాగస్వాములు మరియు రైడర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాటర్ వ్యవస్థాపకుడు గ్రూప్ సీఓఓ అరుణ్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ ఖమ్మంలో ఈ కొత్త హబ్ ద్వారా ప్రపంచస్థాయి ఈవి టెక్నాలజీని ప్రజలకు చేరువ చేస్తున్నాము. ఏరా మోటార్‌సైకిల్ స్మార్ట్, క్లీన్ మరియు ఉత్సాహభరితమైన రైడ్ అనుభవాన్ని అందిస్తుంది అన్నారు.డీలర్ ప్రిన్సిపల్ బాస భవాని మాట్లాడుతూ ఖమ్మంలో సుస్థిర మొబిలిటీపై ఆసక్తి పెరుగుతోంది.మాటర్ తో భాగస్వామ్యం చేసి,ఆధునిక ఈవి టెక్నాలజీని మా సమాజానికి అందించడంపై మేము గర్విస్తున్నాము అన్నారు. ఏరా 5000 ప్రపంచంలోనే మొదటి గియర్ ఎలక్ట్రిక్ మోటార్‌బైక్ హైపర్‌షిఫ్ట్ 4–స్పీడ్ గేర్‌బాక్స్, 172 కిమీ రేంజ్, 7" స్మార్ట్ టచ్ డాష్‌బోర్డ్,లైఫ్‌టైమ్ బ్యాటరీ వారంటీతో ప్రత్యేకతను సంతరించుకుంది.

# ఫోటో & వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం





**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** ఖమ్మం నగర ఫోటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మంగళవార ఘనంగానూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ ప్రమాణ ఘనంగా జరిగింది. జీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన, ఖమ్మం నగర మేయర్ పోనుకొల్లు నీరజ , ఖమ్మం బార అసోసియేషన్ ఎక్స్ ఖమ్మం బార అసోసియేషన్ ప్రెసిడెంట్ మందడపు శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రఫీ అసోసియేషన్ తెలంగాణఅధ్యక్షులు హుస్సేన్ , కోశాధికారి మాధవరెడ్డి, గౌరవ సలహాదారులు వేముల నర్సరావు , తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చావా సంపత్ , రాష్ట్ర కుటుంబ భరోసా ఇన్చార్జి నాగరాజు, జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కుటుంబ భరోసా ఇన్చార్జి నాగరాజు, జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నం కనకారావు, ఖమ్మం నగర ఎస్ ప్రెసిడెంట్ బండారు శేషగిరి రావు, ప్రమాణస్వీకారం చేసిన సభ్యులు, అధ్యక్షులు మేఘన శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి వడ్డెటి సుధాకర్, కోశాధికారి బట్టు ఉపేందర్, ఈ కార్యక్రమంలో ఎస్.కె ఉస్మాన్ ఏపూరి నారాయణరావు, వెంకట్రావు సంజీవరావు, అమర్ చందు, అఖిలు, శ్రీధర్, యాకోబు ఆర్ఎస్ మురళి, తోట, నరేష్, కొండమీద, ఎంకటు ఉపేందర్ రమేష్, శ్రీను, వెంకటేష్ మెంబర్స్ సీనియర్ ఫోటోగ్రాఫర్ సభ్యులు నగరసీనియర్ ఫోటోగ్రాఫర్ లు సుమారుగా 650 మంది పాల్గొన్నారు విజయవంతం చేసినారు. ఈ సందర్భంగా వారు కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## 48, 53 డివిజన్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక 48,53 డివిజన్ లలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారి మండపాలలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు,53వ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమాదేవి వీరభద్రం దంపతులు పాల్గొనీ ఆ అమ్మవారి మండపంలో పూజా కార్యక్రమాలతో అమ్మవారికి నైవేద్యం అందించి తదనంతరం అన్న ప్రసాద వితరణను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ మండపాల వద్ద జరిగే పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నవరాత్రులకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో బాగంగా అమ్మవారి మండపాల కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు,భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితన కార్యక్రమాలు నిర్వహించడాన్ని హర్షించారు.ఇటువంటి సేవ దృక్పధ కార్యక్రమం నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ అమ్మవారి ఆశీస్సులు కలగాలని వారు వారి కుటుంబాల సుఖశాంతులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు బుడిగం వెంకన్న,రాయల నరసింహారావు,ప్రభాకర్, రమణ,వీరాస్వామి,నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గామాత మండపం వద్ద మహా మహా అన్నదానం

- అమ్మవారికి అలంకరణలు, పూజలు



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలు బతుకమ్మ సంబరాలు పాపటపల్లి రైల్వే,కాలనీలో ఘనంగా అమ్మవారు వివిధ రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. రైల్వే కాలనీలో కొలువైన అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వ ర్యాలతో బాగుండాలని మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దుర్గామాత రోజుకో అవతారంలో దర్శనం ఇస్తుండ డంతో దానికి అనుగుణంగా భక్తులు పూజలు నిర్వహిస్తున్నా రు. దుర్గామాత విగ్రహాలకు తొమ్మిది రోజుల పాటు ప్రతీ రోజు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరిస్తూ ప్రజలు తమ భక్తిని చాటుకుంటున్నారు. బతకమ్మ సంబరాల్లో మహిళలు ఉత్సాహంగా కోలాటంతో నృత్యాలు చాలా అద్భుతంగా కనులు విందుగా చేయగా రైల్వే కాలనీ వద్దకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడ్డ కూలి మృతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మంగళవారం ఒక గుర్తు తెలియని వ్యక్తి ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల వివిధ రైస్,దాల్ మిల్లుల నందు దినసరి కూలీ పని చేసుకుంటూ గాంధీ చౌక్ ఏరియాలో నిద్రిస్తూ,అదేవిధంగా యాచన చేసుకుంటూ జీవిస్తాడు. సదరు వ్యక్తి మంగళవారం మధ్యాహ్నం సుమారు 1230 నిముషాలకు వేములపల్లి దాల్ మిల్లు నందు దినసరి కూలీగా వెళ్ళి అక్కడ ప్రమాదవశాస్తు కాలు జారీ బావిలో పడగా, వెంటనే అది గుర్తించిన తోటి కూలీలు బావిలో నుంచి తీసి ఆసుపత్రికి తరలించగా చనిపోయారు. అతని వయసు సుమారు 60–65 సం. ల మధ్య ఉండవచ్చు. ఎత్తు, సుమారు 5.5 అడుగులు, ఎరుపు రంగు కలిగి ఉన్నాడు. తోటి కూలీలు తెలిపిన వివరాల ప్రకారం అతని పేరు కృష్ణ,నివాసం ఏలూరు లేదా హనుమాన్ జంక్షన్ పరిసర ప్రాంతాలకు సంబందించిన వ్యక్తి గా అనుమానిస్తున్నారు. అట్టి మృత దేహన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ లో భద్ర పరిచటం జరిగినది. దీని గురించి ఎవరికి ఎలాంటి సమాచారము తెలిసినా ఖమ్మం త్రీ టౌన్ పోలీసులకు తెలియజేయగలరు అన్నారు.